CIVIL SERVICES (MAIN) EXAM-2022

CRNA-C-TLG

# తెలుగు / TELUGU

## (తప్పనిసరి) / (Compulsory)

| | |
|---|---|
| నిర్ణీత సమయం : **మూడు** గంటలు | గరిష్ఠ మార్కులు : **300** |
| *Time Allowed : **Three** Hours* | *Maximum Marks : **300*** |

### ప్రశ్నపత్ర విశేష సూచనలు

**ముందుగా ఈ క్రింది సూచనలన్నింటిని జాగ్రత్తగా చదివి, సమాధానాలను రాయండి :**

తప్పక అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయాలి.

ఒక్కొక్క ప్రశ్నకు / విభాగానికి మార్కులు ఆ ప్రక్కనే నిర్దేశింపబడి ఉంటాయి.

శీర్షికలో ప్రత్యేకంగా సూచింపబడిన స్థలాలలో తప్ప – అన్ని ప్రశ్నలకు సమాధానాలు **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నల వద్ద నిర్దేశించిన పదాల సంఖ్యను పాటింపక ఎక్కువ రాసినా, తక్కువ రాసినా, ఉక్త పరిమితికంటే హెచ్చుతగ్గులున్నా మార్కులను తగ్గించటం జరుగవచ్చును.

ఈ లఘుపుస్తకంలో ఏదైనా ప్రశ్నకు, విభాగానికి సమాధానం రాయనప్పుడు ఖాళీ స్థలాన్ని విడిచిపెట్టక, ఆ చోట స్పష్టంగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*All questions are to be attempted.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)** unless otherwise directed in the question.*

*Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.*

*Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

mrunotes.in

**Q1. ఈ క్రింది అంశాలలో ఏదైనా ఒకదానిని గురించి సుమారు ఆరువందల (600) పదాలలో వ్యాసరచన చేయండి :** ***100***

(a) పునరుత్పాదక శక్తి : అవకాశాలు సవాళ్లు

(b) భావ వ్యక్తీకరణ విప్లవం : ప్రాముఖ్యత

(c) క్రీడారంగం – వాణిజ్య దృక్పథం

(d) ఆహారపు అలవాట్లు ఆరోగ్యం పైప్రభావం

**Q2. ఈ క్రింది గద్య భాగాన్ని శ్రద్ధగా చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను స్పష్టంగా వ్రాయండి :** ***12×5=60***

వలసపాలనలో లెక్కలన్నీ క్రమపద్ధతిలో ఉండకవారు ఏర్పరచుకున్న సమాచారం మీదే ఆధారపడి ఉంటుంది. ఆంగ్లేయులు తమవ్యాపార విషయాలను నడిపించటానికి వాణిజ్యపరమైన అంశాలకు విస్తృతమైన లెక్కలు తమవద్ద నే ఉంచుకునేవారు. అభివృద్ధిచెందుతున్న పట్టణాలలో ప్రజలకు ఒక మార్గాన్ని నిర్దేశించటానికి వారిపై అంకుశాలను ఉంచటానికి ఆంగ్లేయులు ఎప్పటికప్పుడు సర్వేక్షణ నిర్వహించేవారు. గణాంకపరమైన లెక్కలు ఒకచోట సమకూర్చుకునేవారు మరియు అధికారికమైన నివేదికలను ఎప్పటికప్పుడు ముద్రించేవారు.

ప్రారంభంనుండి పెట్టుబడిదారీ వ్యవస్థను పోషించే ఆంగ్లప్రభుత్వము భౌగోళిక పటాలను తయారుచేయించటంలో శ్రద్ధ చూపించేది. ప్రభుత్వము ఏ ప్రదేశంలోనైనా భౌగోళిక పరిస్థితులను క్షుణ్ణంగా తెలునుకోడానికి భౌగోళిక పటాలను అధికంగా విశ్వసించేది. ఈ పై విషయాలు తెలుసుకున్న కారణంగా ఆ ప్రాంతాలపై వారికి ఎక్కువ పట్టు ఉండేది. పట్టణాలు అభివృద్ధి చెందుతున్నప్పుడు వాటి అభివృద్ధికై ప్రణాళికలు తయారు చెసుకోడానికే కాక తమ వ్యాపారాలను అభివృద్ధిపరచుకోవటానికి, తద్వారా తమ అధికారాన్ని నిలదోక్కుకోటానికి కూడా భౌగోళిక పటాలు ఉపయోగ పడేవి. పట్టణములు భౌగోళిక పటాలను తయారుచేయటంద్వారా ఆప్రదేశంలోని కొండలు, గుట్టలు, నదులు,

పంటపొలాలను గురించిన విషయాలు విస్తారంగా తెలుస్తుంది. పై విషయములు రక్షణ సంబంధమైన అంశములను తయారు చేసుకోటానికి కుడా మిక్కిలి ఉపయోగపడతాయి. ఇంతేకాకుండా కొండలు, గుట్టలుగల ప్రదేశాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రదేశాలు, వాటి విలువలు, మార్గాల పరిస్థితులు మరియు వ్యాపార పరమైన స్థితిగతులను తెలిసుకోటానికి పన్నుల వ్యవస్థను స్థిరీకరించటానికి ఈ భౌగోళిక పటాలు ఎంతగానో ఉపయోగ పడేవి.

19 శ. చివరిలో ఆంగ్లేయులు సంవత్సరాంతంలో నగర పాలక సంస్థనుండి పన్నులను వసూలు చేసి పట్టణాభివృద్ధికై ధనాన్ని సమకూర్చుకొనే ప్రయత్నాలు చేసేవారు. విభేదాల నుండి తమనుతాము రక్షించుకోటానికి ఆంగ్లేయులు కొన్ని అధికారాలను ఎన్నుకోబడిన భారతీయ ప్రతినిధులకు అప్పగించారు. పాక్షికంగా ప్రతినిధిత్వం వహిస్తున్నవారు నగర పాలక సంస్థల ద్వారా ప్రజలకు, నీటి సరఫరా, మురుగు నీటి పారుదల, రోడ్ల నిర్మాణం, ప్రజారోగ్యంవంటి అత్యావశ్యక సేవలను అందించేవారు. మరోవిధంగా నగరపాలక సంస్థ కార్యకలాపాల ద్వారా కొత్త రికార్డులు తయారు చేసుకోవలసి వచ్చింది. వాటిని నగరపాలక సంస్థ రికార్డు గదిలో భద్రపరిచేవారు.

పట్టణాలు పెరగ కుండా ఉండటానికి నియమిత కార్యక్రమాల ద్వారా జనగణన కార్యక్రమం నిర్వహించేవారు. 19 వశ. పు మధ్య వరకు ఆయా ప్రాంతాలలో స్థానికంగా జనగణన జరిగింది. భారత దేశ పరంగా జనగణన కార్యక్రమం మొట్ట మొదటిసారిగా 1872 లో జరిగింది. దాని తర్వాత 1881 వ దశాబ్దంలో (ప్రతి 10 సం. రాలకు ఒక సారి) జనగణన ఒక నియమిత కార్యక్రమంగా నిర్వహింపబడింది. భారతదేశంలో పట్టణాలను గూర్చి అధ్యయనం చేసే క్రమంలో జనగణనల నుండి తీసు కోబడిన లెక్కలు మిక్కిలి ప్రధానమైనవి.

ఈ నివేదికల ఆధారంగా పరిశీలిస్తే మనవద్ద చారిత్రక మార్పులను అంచనాలు వేయటానికి బలమైన ఆధారాలు దొరకుతాయి. అనారోగ్య పరమైన మరణాల పరంపర, వారివయస్సు, వారి లింగభేదాలు, జాతి, కుల, మత

మరియు వృత్తి సంబంధ అంశాలతో మనకు అనేక అంశాలు ఈ గణాంకాల ద్వారా తెలుస్తాయి. కాని ఒక విధమైన భ్రమ కూడా కలుగుతుంది. చరిత్రకారులు ఈ గణాంకాల ద్వారా అనేక భ్రమలు కలిగించే విషయాలు ఉండవచ్చుఅని గమనించారు. ఈ గణాంకాలను వివేచన చేయటానికి ముందు మనము ఈ క్రింది విషయాలను గమనించాలి. ఈ గణాంకాలను ఎవరు ఒకచోటుకు చేర్చారు, ఎందుకు ఏవిధంగా చేర్చారు. ఏ విషయాలను పరిగణనలోకి తీసుకున్నారు మరి ఏ విషయాలను పరిగణనలోకి తీసుకోనలేదు అనే విషయాలను తెలుసుకోవాలి.

(a) వలసపాలకులు తమ అధికారాన్ని చలాయించటానికి ఎటువంటి గణాంకాలకు ప్రాధాన్యత ఇచ్చేవారు ? 12

(b) వలస పాలకుల భౌగోళిక చిత్రాల ప్రాధాన్యత ఎట్టిది ? 12

(c) వలస పాలకుల రికార్డుల ద్వారా పట్టణీకరణ అధ్యయనాలను ఏ విధంగా తెలుసుకోగలము ? 12

(d) చరిత్రకారులు డేటాను ఎందుకు సందేహాస్పదంగా భావించేవారు ? 12

(e) వలసపాలకుల పన్ను విధానాలు ఏ విధంగా ఉండేవి ? 12

**Q3. ఈ క్రింది ప్రస్తావికను మీ సొంత మాటలలో మూడవ వంతు పరిమాణానికి కుదించండి. దీనికి శీర్షిక అవసరం లేదు :** 60

సాధారణంగా వికాసము అనేపదాన్ని మనము సమాజం యొక్క విశేషమైన పరిస్థితులు మరియు దాని ద్వారా అనుభవించుచున్న మార్పులు, ధోరణులు అనే అర్థంలోనే చూస్తాము. సమాజము యొక్క నిరంతర స్థితిగతులను నిర్ధారించటానికి మానవ చరిత్రలో తరతరాలనుండి వస్తున్న సామాజిక, జీవ, భౌతిక, పర్యావరణములలో లోలోపల జరుగుతున్న కార్యకలాపాలను ఆధారము చేసుకోవాలి. మానవ జీవనములోని పర్యావరణము అంతర్గత కార్యకలాపములు. సమాజములో ఏ విధమైన

సాంకేతికతను వికసింపిచేశామో మరియు ఎటువంటి సంస్థలను పోషించుచున్నామో అనువాటిపై ఆధార పడి ఉన్నది. సాంకేతికత మరియు వాటి సంస్థలు, మానవ పర్యావరణములోని అంతః క్రియలను వేగవంతంచేశాయి. వీటి వలన జనించిన సాంకేతికాభివృద్ధి అనేక సంస్థల యొక్క నిర్మాణానికి అభివృద్ధికి ఉపయోగ పడ్డాయి. అందువల్లనే అభివృద్ధి అనేది అనేక విషయములకు సంబంధించినది. అనేక కార్యక్రమాలలో కూడిన ఆర్థిక వ్యవస్థతో కూడిన సమాజము యొక్క మరియు పర్యావరణము యొక్క అభివృద్ధితో కూడిన అంశాలు వెనుదిరిగి చూడని పరివర్తనకు గుర్తు.

అభివృద్ధిచేయు సంకల్పము వేగవంతమైనది. ఈ సంకల్పము యొక్క ప్రాదుర్భావము 20 వశ. ఉత్తరార్థములో జరిగినది. రెండో ప్రపంచ యుద్ధము తర్వాత అభివృద్ధి యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఆర్థికాభివృద్ధియే. దీనివలన స్థూల జాతీయోత్పత్తి, తలసరి ఆదాయము, తలసరి వినియోగం సమయానుసారముగా అభివృద్ధి రూపములో గణింపబడుతుంది. అయినప్పటికీ ఎక్కువ ఆర్థిక అభివృద్ధిచెందిన దేశాలలో కూడా పేదరికం ఎక్కువగా పెరిగింది. దీనికి ప్రధాన కారణం సమానతలేని ఆర్థికపంపకాలు. అందువలననే 1970 వ దశకములో అభివృద్ధి–సమానవితరణ, మరియు అభివృద్ధి–సమానత వంటి ఆశయములు అభివృద్ధి గణనములో చేర్చడం జరిగింది. మరలా వితరణ చేసేక్రమలలో సమానతలను పాటిస్తూనే ఈ అభివృద్ధి సంకల్పములు కేవలము ఆర్థిక విషయములకు మాత్రమే పరిమితము చేయలేదు. విస్తృతపరచిన అంశములలో ప్రజల జీవన ప్రమాణములను, ఆరోగ్యం, విద్య, సమాన అవకాశాల కల్పన, రాజనీతి మరియు పౌరహక్కుల పరిరక్షణము వంటి విషయములకు ప్రాధాన్యత ఇవ్వడము జరిగినది. 1980 వ దశాబ్దం వరకు అభివృద్ధి అనేది వివిధరూపాలలో ప్రవేశపెట్టడం ద్వారా అభివృద్ధి జరిగినది. దీని ద్వారా సమాజములోని అన్ని వర్గముల వారికి ఎక్కువగా సమాజపరమైన మరియు వైయక్తికమైన ప్రయోజనాలకు దారి కల్పించారు.

munotes.in

1960 వ దశకము యొక్క చివరిలో పాశ్చాత్య దేశాలలో పర్యావరణమునకు సంబంధించిన విషయములపై జాగ్రత్తలు అధికము కావడంవలన స్థిరమైన అభివృద్ధికి దారులు కల్పించబడ్డాయి, దీనివలన పర్యావరణముపై పారిశ్రామికాభివృద్ధి యొక్క అనపేక్షితమైన ప్రభావములపై ప్రజలు తమ విచారాన్ని ప్రకటించారు.

పర్యావరణముపై పెరుగుతున్న ప్రపంచప్రజల విచారాన్ని దూరంచేయడం కోసం ఐక్యరాజ్య సమితి (UNO) ప్రపంచ పర్యావరణ అభివృద్ధి సంస్థను (WCED) స్థాపించింది. దీనికి నార్వే దేశ ప్రధాన మంత్రియైన గరో వార్లిమ్ బ్రిన్‌ట్‌లాండ్‌ను అధ్యక్షులుగా నియమించింది. ఈ సంస్థ "అవర్ కామన్ ఫ్యూచర్" పేరిట (బ్రిన్‌ట్ లాండ్ నివేదిక) 1987 లో సమర్పించింది. WCED సుస్థిరాభివృద్ధికై సూటిగాను, సరళముగాను బృహత్ ప్రణాళికను సులభతరమైన భాషలో అందించింది. ఈ నివేదికను అనుసరించి సుస్థిరాభివృద్ధి అనగా భవిష్యత్ తరాల ఆవశ్యకతలకు ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా వర్తమాన అవసరాలను పూర్తిచేయాలని సూచిస్తుంది. *(321 పదాలు)*

**Q4. ఈ క్రింది తెలుగువచనాన్ని ఆంగ్లంలోనికి అనువదించండి : 20**

కథానికలు ఒకచోట స్థిరంగా ఉండవు కానీ నలుదిశలు అస్తవ్యస్తంగా వ్యాపించి ఉంటాయి. కాని వాటిని మనం పట్టుకోగలగాలి అని ప్రేమ్ చంద్ అన్నారు. ఎందుచేతనంటే ప్రతివ్యక్తీ ప్రతివస్తువు యొక్క ప్రవృత్తి వేరు వేరుగా ఉంటాయి. వాటికి ఒక ఎత్తుగడ, వికాసము మరియు ముగింపు ఉంటుంది. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక కథ ఉంటుంది. ఒక వ్యక్తి యొక్క ప్రవృత్తి వేరొక వ్యక్తితో ఏవిధంగానైతే కలవదో అదే విధంగా ఒకరి జీవన కథ మరొకరి జీవన కథతో కలవదు.

తన జీవన గాథను వ్రాయలేని వ్యక్తి ఉండడు. నా ఆత్మకథ నా జీవనగాథ ఇది కేవలము నాకు సంబంధించినది. నా ఆత్మకథ ఇతరుల యొక్క జీవన గాథతో ఎంత వరకు సంబంధితము అవుతుందో అంతవరకు అది ఇతరుల

కథకు కూడా సంబంధించినది అవుతుంది. ఎంతవరకు అయితే నాజీవనకథ ఒక సమయము ఒక సమాజము, ఒక సముహమునకు ప్రతినిధిత్వం వహిస్తుందో అప్పటివరకు అది అందరికథగా మారుతుంది. ప్రతి ఒక్కరి జీవన గాథలో మార్పు సంభవము.

మీరు కలం పట్టి కాగితంపై ఏదో వ్రాయటం ప్రారంభిస్తారు. కానీ ఇందులో ఉత్తమమైనది తన జీవనం గురించి వ్రాయడమే అందునా తన గురించి, బాల్యం నుండి నేటివరకు ఏ యే సంఘటనలు జరిగామో వాటి గురించి వ్రాయటము ప్రధానము. ఇది మీ ఆత్మకథ. ఆత్మ కథ యొక్క ప్రధాన ఉద్దేశ్యము జరిగినది జరిగినట్లుగా స్పష్టంగా తెలపడము.

దీని కోరకు కూడా అభ్యాసము చాలా అవసరం నీతివంతమైన సాహసం కలిగి ఉండాలి. కానీ పూర్తిగా ఆత్మకథ రాయలేనపుడు తన జ్ఞాపకాలు, లేదా డైరీలు వ్రాయవచ్చు చాలా రోజుల వరకు వ్రాసే డైరీ ఆత్మకథగా అవుతుంది.

**Q5. ఈ క్రింది ఖండికను ఇంగ్లీసు నుండి తెలుగులోకి అనువదించండి : *20***

Socrates was one of the celebrated Greek thinkers who became very influential in the development of Greek philosophy in particular and Western philosophy in general.

Socrates tried to bring radical changes in the society. But his attempts in the social field were not accepted and appreciated by the authorities. But convinced of his principles Socrates continued his efforts. The authorities considered him as a threat to their existence and as a result he was arrested and sent to prison. Later, he was given capital punishment because he was frank and outspoken. When he received the news of the death penalty he was not at all shaken.

It confused all the officials and even Socrates' own disciples because they had never seen a person accepting the news of his death penalty with a smiling face. When asked why so, he replied, "I have been preparing for death all my life. I have never done anything wrong to any man. That is why I am able to accept even death with a smiling face."

In his use of critical reasoning, by his unwavering commitment to truth and through the vivid example of his own life, Socrates set the standard for all subsequent Western philosophy.

Q6. (a) ఈ క్రింది జాతీయాలను మీ సొంత వాక్యాలలో ప్రయోగించండి : 2×5=10

(i) చిల్లిగవ్వ 2

(ii) తలమునకలగు 2

(iii) పప్పులుడకవు 2

(iv) మొసలికన్నీరు 2

(v) జబ్బలు చరచు 2

(b) ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి : 2×5=10

(i) గోప్యం 2

(ii) తుచ్ఛము 2

(iii) కపటము 2

(iv) కల్ల 2

(v) విరామము 2

(c) ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థ పదాలను వ్రాయండి : 2×5=10

(i) బరువు 2

(ii) కలుపు 2

(iii) వాడియైన 2

(iv) నమ్మకము 2

(v) ఔదార్యము 2

(d) ఈ క్రింది పదాలలోని అక్షర దోషాలను సరిచేయండి : 2×5=10

(i) కాటిన్యము 2

(ii) ప్రణాలిక 2

(iii) గంబీరమైన 2

(iv) గనసీయం 2

(v) స్రృతి 2

muntes.in